# బంగారు గాజులు

ఓ.వి.రమణి

''ఏమిటండీ! నిజమేనా?'' నమ్మశక్యం కానట్టు అడిగింది జానకి.....

''అవును నిజమే! సాయంత్రం అన్నయ్యని కూడా అడుగుతాను..... డబ్బున్నా... ఈ విధంగా ఖర్చు పెట్టలేము కదా!'' బాధగా అన్నాడు రాంబాబు.


''ఐనా...మీ అమ్మగారికి చాదస్తం ఎక్కువైపోతోంది సుమా! దీర్ఘం తీస్తూ అంది జానకి..

''ఏమో కావచ్చు....'' నసిగాడు అంగీకరించలేక.

పెరట్లోంచి లోపలికొస్తున్న సత్యవతి చెవికి వీళ్ల మాటలు పడ్డాయి. చిన్నగా తనలో తాను నవ్వు కుంది...

''ఒరేయ్! రామూ! ఓసారి వెంకటేశాన్ని రమ్మను. పిలు....నేను పిలుస్తున్నానంటే ...వస్తాడు...'' అంటూ అక్కడ ఆగకుండా లోపలికి వెళ్లి పోయింది....

''ఇంక దీనికి వెంకటేశం కూడాను...ఎందుకుట? పనిపాట్లేకనా? అడగకుండానే సలహా ఇస్తాడు.... అడిగి మరీ నీతులు చెప్పించుకోవాలా?'' విసుక్కున్నాడు రాంబాబు.



రాంబాబుకి ఓ కూతురు సుజన, కొడుకు సుదర్శన్.. వనస్థలిపురంలో ఇల్లుంది.... మొదట ఓ పాతికేళ్ల క్రితం....సత్యవతి పిల్లలతో ఆ ఇంటికొచ్చింది... మొదట ఒక గది... తర్వాత అలా చిన్నగా పెంచుకొచ్చిన గదులతో... క్రమంగా పక్కనో పోర్షన్, మేడమీద ఓ పోర్షన్ వేశారు. మేడ మీద బ్యాంకు మేనేజర్‌కి అద్దెకిచ్చారు. నిజానికి ఆ ఇల్లు సత్యవతిదే! ఆమె ఎంతో జాగ్రత్తగా ఇల్లు గడిపి పైసా, పైసా చేర్చి...దాచిన డబ్బుతో కట్టిన ఇల్లు. ఆ ఇల్లంటే ఉండే మక్కువ కొద్దీ... ముందు వైపున్న గదికి వెనకగా మరో గది దక్షిణ వైపు కట్టుకుని... అక్కడే ఉంటుంది. తన మంచం....కూలర్...అన్నీ తనే కొనుక్కుంది.

ఆ ఇంట్లో తన చేతుల మీదుగా నాటిన కొబ్బరి చెట్లు, మామిడి చెట్లు, జామ చెట్టు, సీతాఫలం... సపోటాలతో పాటు కరివేపాకు, అరటి చెట్లు కూడా నాటింది. పెరడంతా రకరకాల కూరగాయలు పండించింది. ఆ రోజుల్లోనే మార్కెట్‌కి వేసేది. ఆ విధంగా కూరగాయల వాళ్లకే రోజూ వడ్డీకి డబ్బిచ్చేంది. మిషన్ మీద బట్టలు కుట్టి, డబ్బు సంపాదించేది. జానకి టీచర్ ట్రయినింగ్ పూర్తి చేసుకొని, స్కూల్లో టీచర్‌గా చేరింది. రాంబాబుకి

ఓ ప్రైవేట్ ఆఫీసులో గుమస్తా పని. అద్దెలతో, ఇద్దరి జీతాలతో ఇబ్బంది లేవీ లేకుండా గడిచిపోతోంది. ఇంకా అవసరాలు వస్తే సత్యవతి ఉండనే ఉంది. పెద్ద కొడుకు సాంబయ్యకి విశాఖ స్టీల్ కంపెనీలో పని....వైజాగ్‌లో ఉంటాడు. ఒక కూతురు, కొడుకు, ఇద్దరి పెళ్ళిళ్లు జరిగి... స్థిరపడ్డారు. రాంబాబు కొడుకు ఇంజనీరింగ్ చదువుతున్నాడు. కూతురికి మంచి సంబంధం వస్తే పెళ్లి ఫిక్స్‌చేశారు.

ఉదయాన్నే.... ఈ రోజు సత్యవతి రాంబాబుని పిలిచి...''అమ్మాయితో బాటూ నాకూ ఓ రెండు జతల గాజులు చేయించరా! బంగారం ధర తగ్గింది కూడానూ....'' అని చెప్పినప్పట్నుంచి రాంబాబుకి మనసు మనసులో లేదు...ఉన్నదాంట్లో సర్దుకుపోయే తత్వం అతనిది. కట్నం ఎలాగూ వద్దు అన్నారు కనుక, కూతురి చేతికి ఉన్న ఆరేళ్ల నాటి గాజులతో పనికానిద్దాం అనుకుంటే తల్లి ఓ బాంబు విసిరింది. ఎమనాలో అర్థం కాని పరిస్థితి రాంబాబుది.

జానకి కూడా చాలా దిగులుగా ఉంది. కొంచెం కోపంగా కూడా ఉంది...గొణుక్కుంటూ పని చేసుకుంటోంది.....

సాయంత్రం ఇంటికొస్తూ పబ్లిక్ టెలిఫోన్ బూత్ నుంచి రాంబాబు అన్నయ్యకి ఫోన్ చేశాడు. విషయం వింటూనే...సాంబయ్య ఆశ్చర్య పోతే.... భార్య పార్వతి నిర్ఘాంతపోయింది కూడా...

''ఏనా! ఈ పెద్దావిడ చేతికి గాజులు ఎవరు చూస్తారట?'' అనుకున్నారు.

తమ్ముడి పరిస్థితి తెలుసు కనుక....పిఎఫ్ లోన్ తీసుకొని భార్యాభర్తలిద్దరూ ప్రయాణమైనారు.

***

పెళ్లి పనులు చకచకా సాగుతున్నాయి. సత్యవతి తన గదిలో కూచుని ఉంది.

వెంకటేశం దూరపు బంధువు... వరుసకి బాబయ్య అవుతాడు...


దీపావళి శుభాకాంక్షలు

మిత్రులకు,

శ్రేయోభిలాషులకు,

అధికారులకు,

అనధికారులకు,

నిజామాబాద్ జిల్లా ప్రజలకు

'దీపావళి' శుభాకాంక్షలు

అభినందనలతో...

SUKHJIT STARCH MILLS

(A Divisionof The Sukhjit Starch & Chemicals Ltd., Phagwara)

Mubarak Nagar, NIZAMABAD - 503 003 (A.P.)

Ph: (08462) 239102, 238622, 237521, 237568, 237848

Fax: 08462-239330



ఓరియంట్ సిమెంట్ వినియోగదారులకు, డీలర్లకు, కార్మికులకు, కార్మిక నాయకులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు మరియు శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు

PM ORIENT CEMENT

(Props : Orient Paper & Industries Limited, a CK Birla group of Companies)

MANUFACTURERS OF SUPERIOR QUALITY CEMENT

ORIENT GOLD
53 GRADE CEMENT
ISO 9001 : 2000

*Winner of Prestigious Awards*
ISO 9001 : 2004
TPM EXCELLENCE AWARD
TPM CONSISTENCY AWARD FROM JIPM, JAPAN

BIRLA A1
PREMIUM CEMENT
OHSAS 18001 : 1999

గ్యారెంటెడ్ 53+ MPa

దృఢత్వానికి మరో పేరు

DEVAPUR CEMENT WORKS
P.O. Devapur Cement Works : 504 218,
Adilabad Dist. (A.P.)
Phone : (08736) 240709, Fax : (08736) 240522,
E-mail : orirndvp@sancharnet.in

CEMENT GRINDING UNIT
P.O. Nashirbad, NH-6, Jalgaon-425 309 (M.S)
Phone : (0257) 235638, Fax : (0257)-2356290,
E-mail : orinas_jal@sancharnet.in

MARKETING OFFICE :
7-1-54A & 54B, Near Ammerpet Muncipal Grounds, Ameerpet, Hyderabad - 500 016 (A.P)
Phone : 040-23752350, Fax : (040)-23752354, E-mail : hyd2_orient@sancharnet.in

ORIENT CEMENT FACTORY, DEVAPUR, Mdl : KASIPET, Dist : ADILABAD

అంతా సత్యవతిని 'పెద్దమ్మా' అనిపిలుస్తారు. వెంకటేశం కూడా అలాగే పిలుస్తాడు.

ఇంట్లోనూ, చుట్టాలలోనూ కూడా సత్యవతి మాటకి మంచి గురి..ఎవరూ ఎదురుచెప్పరు. ప్రతీ ఏడాదీ ఓ కాసు బంగారం కొంటుంది. ఏం చేయి స్తుందో? ఎవరికిస్తుందో తెలీదు. ఐతే పిల్లలకి ఆస్తి ఎప్పుడో రాసిచ్చేసింది....తన దగ్గరుంచుకోకుండా.

పెద్దవాడికి పొలాల మీద శిస్తులొస్తే, చిన్నవా డికి ఇంటి అద్దెలొస్తాయి...ఇద్దరూ విధిగా సత్యవతి చేతికి ఎంతో కొంత ఇస్తుంటారు. వాళ్లివ్వకపోతే సత్యవతి ఓ రెండు మూడు రోజులు చూసి తనే అడిగేస్తుంది. ఆ డబ్బు...ఎవరికిస్తుందో! దానధ ర్మాలు చేస్తుందో? ఏ విరాళాలిస్తుందో తెలీదు. అడి గితే చాలా కోపం వచ్చేస్తుంది. చేతిలో ఏదుంటే అది విసిరేస్తుంది. ఇంక ఏకరువుపెడితే....ఎవరె వరు తనకెంత డబ్బు, ఎగ్గొట్టారో! ఎంత మంది మోసం చేశారో..ఆమెకి కోపం తెప్పించరు అయిన వాళ్లెవరూ. పాపం సత్యవతి తన కోసం అంటూ ఏ ఖర్చు పెట్టుకోదు. మనవలకీ, మనవరాళ్లకీ ఏదో శక్తి కొద్దీ కొంటూ ఉంటుంది. ఇంటికి తనని చూడ డానికి ఎవరొచ్చినా తాంబూలంలో పండుతో బాటు కొద్దిగా డబ్బు కూడా ఇస్తుంది. అది ఆవిడ కొక తృప్తి!

ఆమె అంటే బంధువర్గంలో ఓ ప్రత్యేకమైన స్థానం, గౌరవం..మర్యాద ఉన్నాయి....భర్త చిన్న వయసులోనే చనిపోతే రెండున్నర ఎకరాల మాగాణి కౌలుకిచ్చేసి, పిల్లల్ని చదివించుకోవాలి అని, హైదరాబాద్ వచ్చేసింది. ఎన్నో సంవత్సరాల క్రితం మామగారు కొన్న స్థలం... వనస్థలిపురంలో అక్కడ ఇల్లు కట్టుకుంది. ఎంతో కష్టపడింది. ఆ ఇంట్లో ప్రతీ ఇటుక ఆమె శ్రమకి ఉదాహరణలు. ఆమె స్వాభిమానం అంతా మెచ్చుకుంటారు. చెయ్యిచాచి ఎవర్నీ ఏమీ అడగలేదు. ఎవరైనా దయ, జాలి చూపబోతే మండిపడేది.

పెద్ద కొడుకు సాంబయ్య స్టీల్ ఫ్యాక్టరీలో తనతో పని చేసే అమ్మాయిని పెళ్లి చేసుకొన్నాడు. కులాంతరం...ఐనా సత్యవతి పెదవి విప్పలేదు.

చిన్న కొడుకు రాంబాబుకి మేనకోడల్ని ఇచ్చి పెళ్లి చేసింది. పెళ్లయ్యాక టీచర్ ట్రైనింగ్ చేయించి, స్కూల్‌లో ఉద్యోగం వచ్చే వరకూ కన్నతల్లిలా చేసి పెట్టింది. ఎక్కువ కాలం చిన్న కొడు దగ్గరే ఉంటుంది. ఆ ఇంటి మీదున్న మమకారం కొంత యితే, మనవరాలు సుజన మీద వల్లమాలిన అను రాగ పాశంతో...ఉన్న బంధం కావచ్చు.

చీకటితో లేచి...పట్టుచీర కట్టి...వంటా వార్పు చేస్తుంది. ఆ మడి వంటే రాత్రికి కొంచెం తనకి ఉంచేసుకొని కోడలు జానకిని పిలిచి ఇచ్చేస్తుంది. ఆడపిల్లకి పని రావడం అవసరం అంటూ సుజనకి అన్ని పనులు నేర్పింది. చదువుతో పాటు నాయి నమ్మ దగ్గరే సంగీతం కూడా నేర్చుకుంది.

మధ్యాహ్నం వేళ ఓ గంట నడుం వాలు స్తుంది. సాయంత్రం తప్పకుండా గుడికెళ్లిపో తుంది. పురాణ కాలక్షేపానికి. ఇంటికొచ్చి ఉద యాన్నే అట్టిపెట్టుకొన్న భోజనం ముగించుకుని తన గదిలోకి వచ్చేస్తుంది.

ఆ గదిలో నిలువెత్తు వెంకటేశ్వర స్వామి పటం ఓ వైపు, వేరే వైపు భర్త ఫోటో ఉంటాయి. అక్కడే కృష్ణా! రామా! అనుకుంటుందో! గతం తవ్వు కుంటూ కళ్ల నీళ్లు నింపుకుంటుందో ఎవరికీ తెలీదు...

అటువంటి సత్యవతి, ఏదీ పట్టనట్టుండే సత్య వతి హఠాత్తుగా రెండు జతల బంగారు గాజులు చేయించమంది. అంటే ఎవరికీ నమ్మశక్యం కావ ట్లేదు...

ఆదరాబాదారా... వెంకటేశం వచ్చాడు...., "ఏందిది? పెద్దమ్మా! బంగారు గాజులు అడిగా వంటనే నిజమా?!" అని ప్రశ్నించాడు.

అతని వైపు సాభిప్రాయంగా చూసి, "ఏరా? నేను బంగారు గాజులు వేసుకోకూడదా?" అని అడిగింది.

"అట్టాగాదు...లే...వేసుకోవచ్చు...." అని నసి గాడు ఏం చెప్పాలో అర్థంకాక!

పెళ్లికొచ్చిన అంతా చెవులు కొరుక్కోవడం.... తనని చూస్తూనే మౌనం అవడం కంటి చివర నుంచే చూసి గ్రహించింది సత్యవతి.

***

తూర్పు తెల్లవారలేదు....ఇంకా చీకట్లు నిండే ఉన్నాయి. సాంబయ్య వచ్చి.....ముందు గది తట్ట కుండా తల్లి గది తట్టి లోపలకొచ్చాడు...

అప్పటికే స్నానం జపం కానిచ్చుకున్న సత్య వతి... రుద్రాక్షలు తిప్పుతూ మంత్రం జపి స్తోంది....

పసుపుపచ్చని జరీనేత చీర.. నుదుట విభూది... బొట్టుతో దైవసాన్నిధ్యంలో ఉన్న తృప్తి మొహం నిండా ఉంది.

"అమ్మా! ఎలా ఉన్నావ్?" సాంబయ్య ప్రశ్నకి కళ్లు తెరిచింది. మమకారం....తెచ్చిన నవ్వు పెద వుల మీద లాస్యం చేస్తుంటే....

"బాగున్నారా! మీరెలాఉన్నారు?" సత్యవతి ప్రశ్న పూర్తి అయ్యేలోపు పార్వతే లోపలకొ చ్చింది....

"ఎలా ఉన్నారత్తయ్యా?" అంటూ...

కుశల ప్రశ్నలయ్యాక, తన బ్యాగ్ తెరిచి...పది వేల రూపాయలు కట్ట తీసి తల్లి చేతిలో పెట్టాడు.

"ఇంతెందుకమ్మా?" అంది సత్యవతి.

"ఉంచమ్మా! పర్లేదు తమ్ముడికి కూడా తెచ్చాను. నీ ఖర్చుకి ఉంచుకో..." మనస్ఫూర్తిగా అన్నాడు.

కొన్ని క్షణాలు సాంబయ్య కళ్లలోకి పరిశీలనగా చూసింది....

"ఏంటమ్మా? అలా చూస్తున్నావ్?" సాంబయ్య అడిగాడు.

"ఏం లేదు గానీ...కాఫీలవీ తాగండి...." అంటూ తల తిప్పేసుకుంది...సన్నటి కన్నీటి పొర...కొడుకు కంట పడకూడదు అని.

ఆ తరువాత పెళ్లి పనుల్లో మునిగిపోయా రంతా... ఎవర్నీ ఏమీ అడిగే అవకాశమే రాలేదు...

రాంబాబు మాత్రం తల్లిని పిలిచి పనులలో కలుపుకోలేదు. సత్యవతీ చొరవగా వెళ్లలేదు. తన గదిలోనే ఉండిపోయింది....

రాత్రి 9 గంటలకి ముహూర్తం..ఏడు గంటల ప్పుడు రాంబాబు గదిలోకొచ్చి నాలుగు గాజులు తల్లి చేతిలో పెట్టాడు. మొహంలో మచ్చుకి ఎక్కడా నవ్వులేదు.

ఆశ్చర్యం వేసింది... ఇన్నేళ్లు వాళ్ల ప్రతి అవస రాన్ని అడగకుండా కని పెట్టి మరీ చూసింది....అది తనకే తెలుసు....పెద్ద వాళ్లయ్యాక ఎంత చులాగ్గా, సునాయాసంగా, కన్వీనియంట్‌గా మరిచిపోగ లరు! వింతే! కానీ...అది లోకం తీరు...అనుకుంది.

పెళ్లి చక్కగా జరిగింది. పక్కనే ఉన్న స్కూల్‌లో చేశారు. మ్యారేజ్ హాలు ఖర్చు కూడా



లేకుండా. కుర్చీలో కూచుని పెళ్లి జరిగేదాకా ఉంది సత్యవతి. తర్వాత చిన్నగా నడుచుకుంటూ ఇంటికొచ్చేసింది. తలుపు తాళం తీసుకొని గదిలో కొచ్చి...భర్త ఫోటో దగ్గర నిలబడింది....కళ్ల నుంచి...నీళ్లు జాలువారుతుంటే...మౌనంగా నివేదించుకుంది...తన బాధని!

పెళ్లికూతుర్ని, పెళ్లికొడుకుని, ఇంటికి తీసుకొచ్చారు. వాళ్లొచ్చే సరికి ఇల్లు అలంకరించి, ముందు షామియానాలో కుర్చీలు వేయించింది. లోపల వంట వాళ్లతో పిండి వంటలు...కాఫీ టిఫిన్‌లు రెడీ చేయించింది....

తెలతెలవారుతుండగా వచ్చారు. అన్ని వేడుకలూ చేసుకున్నారు. మలక్‌పేటలో అబ్బాయి ఇంటికి బయలుదేరారు. పెళ్లికూతురితో వాళ్ల పిన్ని వెళ్లింది....

ఇంతమందిలో సత్యవతి లేని వెలితి ఎవరికీ తెలీలేదు....అంటే ఆశ్చర్యమే మరి!

ఇల్లు సద్దుమణిగింది. హాల్లో కూర్చుని ఇద్దరు కొడుకులు... ఇద్దరు కోడళ్లు చర్చించుకొంటున్నారు.

గదిలో సత్యవతి మంచం మీద పడుకుని పైకప్పు చూస్తోంది.

''ఏరా? అమ్మేది?'' సాంబయ్య అడిగాడు....

''గదిలో ఉంటుంది...''రాంబాబు అన్నాడు...

''నే వెళ్లి ఏమన్నా కావాలేమో అడగనా?'' పార్వతి అడిగింది...

''ఏం అక్కర్లేదు. కావాలంటే అడగ్గలదు. గాజులడగలేదా?'' రాంబాబు అన్నాడు. అందులో వ్యంగ్యానికి సత్యవతి మనసు కలుక్కుమంది. కంటి చివర్ల నుంచి జల ప్రవాహం ఆగట్లేదు....!

పాతికేళ్లు నిండకుండా భర్త చనిపోతే...ఇద్దరు పసిపిల్లల్ని పెంచుకు రావడానికి తనెన్ని అగచాట్లు పడిందో తనకే తెలుసు... తన పిల్లలు...ఇంత వరకూ తన సలహా సంప్రదింపులు లేకుండా ఒక్క పని చెయ్యలేదు...తన నమ్మకం వాళ్లు చెయ్యలేరని...


TRR Engineering Colleges
TRR INSTITUTIONS
ACCREDITED BY NBA AICTE National Board of Accreditation
Patancheru, Hyderabad
(Approved by AICTE & Affiliated to JNTU)
B.Tech - EEE / CSE @ Rs. 35,000/ pa
B.Tech - IT / Bio-Tech @ Rs. 20,000/ pa
B.Pharm / M.Tech (CCE) @ Rs. 45,000/ ps
MCA @Rs. 10,000/pa
B.Tech - ECE @ Rs.30,000/ pa,
EEE / CIVIL @ Rs. 20,000/ pa
+ Scholarship at WOMENS COLLEGE
Opt for Diploma in ECE / EEE / CSE @
TRRE / TRRP / RRST at CEEP 2009 Counselling
Admn. Off: Lumbini Towers, (Opp. NIMS), Panjagutta, Hyd-82.
Tel: 9348165777, 9441915577, 040-6636 4634 / 35
www.trrinstitutions.com

NARAYANA ENGINEERING COLLEGE
THE NARAYANA GROUP
ESTD : 1998
Muthukur Road, NELLORE.
www.necnellore.com



Courses Offered
UG Courses :
B.Tech : CSE, ECE, EEE, ECM, EIE & IT
PG Courses :
M.Tech : EEE (Electrical Power Engineering)
ECE (Digital Systems & Computer Electronics)
MBA, MCA

Features
- Well qualified and experienced faculty with 12 Ph. Ds.
- Received award of excellence from Chief Minister for placements through JKC during the year 2008.
- Digital Library 3 MBPS leased line to provide net facility.
- The college central library has 4273 titles and 22,828 volumes, it also subscribes to 328 International Journals.
- Soft skills, MNC training programme.
- Received star status from JKC - IEG, Govt. of A.P.
- ISTE students' chapter to hone technical skills.
- Maximum no. of Gold Medals, No.1 in University results.

University Rank 1 in B.Tech results (III & IV years) of 2009
No. 1 In Faculty Strength
Infrastructure Placements
Selected as ONE of the BEST - 50
& ENGINEERING COLLEGES in the A.P. State

- Exposure for students to latest trends in technology and through innovative teaching learning process and optimum use of teaching aids.
- The college has highly disciplined and ragging free environment.
- Counseling and mentoring facilities to make students realize their potential by identifying their skills and problems.

For MANAGEMENT QUOTA SEATS Contact
Ph : 0861-2313843, 42, Cell : 9848907471, 9246436939, 9959132799

పొలం కాగితాలు...పెద్ద వాడికి రాసి ఇస్తుంటే, ''ఎందుకమ్మా! వద్దు...నీ పేర్నే ఉండనీ'' అని మాట వరసకి కూడా అనలేదు...అంత కష్టపడి కట్టుకున్న ఇల్లు చిన్న వాడికి రాసి ఇస్తుంటే, ''అదే మిటమ్మా! నీ దగ్గరే ఉండనీ...'' అనలేదు..

ఇప్పుడు...తనో రెండు జత గాజులడిగేసరికి ఎంత బరువైపోయింది? భరించలేని బాధతో గుండె తూట్లు పడుతుంటే...పక్కకి ఒత్తిగిల్లింది... 'వీళ్లు..తన వాళ్లు! తన రక్తం...రేపు తల కొరివి పెట్ట టానికి ఎన్ని వంతులేస్తారో? లేదా పీడ విరగడైంది అనుకుంటారో? అన్నా అనుకుంటారు. ఇందుకో సమా? తన జీవితాన్ని పణంగా పెట్టింది...తన యవ్వనం... హారతి కర్పూరమైపోతే... మౌనంగా విధికి తల వంచింది. ఎంత మంది తనని మళ్లీ పెళ్లి చేసుకుందామనుకున్నా...ఈ పిల్లల కోసమే బ్రతి కింది. అన్ని కోర్కెలు అవసరాల్ని కూడా చంపు కుంది. ఆలోచనలతో...ముడిపడని వాస్తవాలని... ప్రస్తుతంలో సమన్వయం చేసే పోరాటంలో గంటలు గడుస్తున్నా.... సత్యవతికి మాత్రం నిద్ర కరువైంది.

***

తెల్లవారింది బారెడు పొద్దెక్కింది. 'ఇంకా అమ్మ గదిలోంచి రాలేదమిటి చెప్మా!'అనుకుంటూ తలుపు తీసుకుంటూ లోపలకెళ్లాడు సాంబయ్య... ఆమె లేదు!! సాయంత్రం అయ్యే సరికి రాంబాబుకి భయం వెయ్యసాగింది. ఆ రాత్రి గూడా గడిచింది. మరుసటి రోజు కూడా గడిచింది.

''పోనీ పోలీస్ రిపోర్టు ఇస్తే?!'' అంది పార్వతి.

''ఓసారి గుడికెళ్లి అడగండి!'' జానకి అంది.

రాంబాబు, సాంబయ్య చిన్నగా నడుచు కుంటూ రామాలయానికి వెళ్లారు. వీళ్లని చూస్తూనే పూజారిగారు ఆప్యాయంగా పలకరించారు. ''రండి.... రండి! పెళ్లి బాగా జరిగిందా?'' తల్లి గురించి ఎలా అడగాలో... తెలీక దిక్కులు చూస్తు న్నారు..ఏమనుకుంటారోనని ఆరాటం!

లోపల నుంచి అరిటాకులో ప్రసాదం తీసు కొచ్చి ఇచ్చారు. సాంబయ్యకి కళ్లలో నీళ్లు తిరుగు తున్నాయి. తమాయించుకొని, ''స్వామి! మా అమ్మగారు...'' అని అతని వాక్యం పూర్తి కాక ముందే....

''అదేమిటి? కాశీ వెళ్లారు కదా! మీకు తెలీదా? ఇక్కడ నుంచి ఓ పదిమంది దాకా వెళ్తుంటే వెళ్లారు... మీరొస్తే ఇవ్వమని ఓ పెట్టె ఇచ్చారు... ఉండండి...'' అంటూ లోపలికెళ్లి ఓ చిన్న అట్టపెట్టె తెచ్చి ఇచ్చారు.

ముందు తల్లి క్షేమంగా ఉన్నందుకు గొప్ప రిలీఫ్ పొందారు.. ఆ అట్టపెట్టెలో కాగితంలో చుట్టి ఓ గాద్రెజ్ తాళం చెవి ఉంది. ఆ తాళం సత్యవతి బీరువాది. ఆశ్చర్యం! 'ఇంట్లో ఇంత మంది ఉండగా, పూజారిగారికెందుకిచ్చారో?' అను కుంటూ తీసుకొన్నారు.

''సరే మేం వెళ్లొస్తాం...'' అన్నాడు రాంబాబు....

''ఇంకేమన్నా చెప్పారా?''' సాంబయ్య అడి గాడు.

''లేదే! ఎందుకిలా అడుగుతున్నారు?'' ఆశ్చ ర్యంగా అడిగారు పూజారిగారు.

''ఏం లేదు...మేం వస్తాం....'' అని ఇంచు మించు పరుగులాంటి నడకతో ఇల్లు చేరారు. జానకి, పార్వతి ఇద్దరూ గుమ్మంలో నిలబడి ఎదురు చూస్తున్నారు.

తల్లి గదిలోకెళ్లి.....అప్పుడు చూశాడు ఓ కొత్త బీరువాని...అంతా ఖాళీగా ఉంది....పై అరలో మూడు పట్టుచీరలున్నాయి.... రెండింటి మీద తమలపాకులో ఒక్కొక్క జతగాజులున్నాయి.... మూడవ పట్టు చీర మీద ముత్యాలసెట్టు...సత్యవ తికి పెళ్లిలో పెట్టినది. మెరుగు పెట్టించింది. ధగ ధగ మెరుస్తోంది. ఇన్నేళ్లల్లో పట్టుమని ఓ నాలుగు సార్లన్నా పెట్టుకుని ఉండదు. పేర్లు రాసి ఉన్నాయి. పెళ్లికూతురికి సెట్. కోడళ్లిద్దరికీ గాజులు....!

లాకర్‌లో సాంబయ్య ఇచ్చిన పదివేలు... పక్కనే ఓ ఉత్తరం...వణికే చేతులతో ఉత్తరాన్ని విప్పాడు రాంబాబు. సాంబయ్య ఉత్తరం తీసుకొని పెద్దగా చదవసాగాడు.

...చిరంజీవిలు సాంబా! రామూ! పెళ్లి చాలా చక్కగా చేశారు. సంతోషం...

ఒకమాటరా! నేను కోపంగా వెళ్లడంలేదు రా!....మీ సంపాదనల్లో, ఖర్చుల్లో ఏనాడు కోడళ్లకి మల్లెపూలు కూడా తేరు. కొనలేదు. అనేది మీక్కూడా తెల్సిన విషయం. అందుకే నేను వాళ్లకి అని అడిగితే మళ్లీ కొనరు...అందుకే నాక్కావాలి అని, నేనడిగితే కాదనరు అనే నమ్మకంతో గాజులు కావాలి అని అడిగాను. మీకు తెలుసా? జీవితంలో మొదటిసారి నేను నోరు తెరిచి అడిగిన కోరిక ఇది! అంతేరా! ఈ వయసులో సింగారించుకోవడానికి కాదురా! మీరే మీ అమ్మని అర్థం చేసుకోలేదు. ఇంక మిగతా వారితో పనేమిటి? నేను కాశీ విశ్వనా థుని సన్నిధిలో ఏమన్నా మనశ్శాంతి దొరుకుతుం దేమో? నని వెళ్తున్నాను. తిరిగి వస్తాను...మీ చేత తల కొరివి పెట్టించుకోన్కర్లేనంత వైరాగ్యం నాకింకా రాలేదురా! కానీ...ఎప్పుడొస్తానో చెప్ప లేను. ఇంకొకటి అర్థమైంది. సంతోషంగా కూడా ఉంది. నేను లేకపోతే, నా సలహా లేకపోతే మీరేం చేసుకోలేరు అనుకునేదాన్ని...ఎంత పిచ్చిదాన్నో కదా! పెళ్లి చేశారు...మంచిదే!

నాకెప్పుడూ ఓ దిగులుండేది కోడళ్లకి నేనేం ఇవ్వలేదే అని! ఆ గాజులు నా గుర్తుగా వాళ్లని వేసు కోమని చెప్పండి. ఇప్పుడు నిశ్చింతగా ఉంది. అంద రికీ అన్నీ ఇచ్చేశాను. కాబట్టి ఇంక దైవత్వం వైపు మళ్లించుకోవాలని అభిలాష! దూరంగా ఉంటే వీలుంటుందేమో? ఈ తాపత్రయాలకి అతీతంగా వెళుతున్నాను. కొత్త బీరువా నా మనవరాలికి ఇచ్చే యండి. ఆ గదిలో నా వస్తువులేవీ లేవు. అద్దెకిచ్చేసు కోండి...ఒక్క మీ నాన్న ఫోటో నాదగ్గరుంది.

మరి ఇక ఉంటాను.

ఆశీస్సులతో

అమ్మ...

ఇద్దరికీ కన్నీళ్లు ఆగలేదు. కోడళ్లు కూడా పశ్చా త్తాపం దహిస్తుంటే తట్టుకోలేక వలవలా ఏడుస్తు న్నారు. అప్పటి వరకూ సత్యవతిని ఆడిపోసుకుని తిట్టిన బంధువర్గం... వీళ్లని తిట్టడం మొదలు పెట్టారు.

★

డి.వి.రమణి

99080 19474

